నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,14 ఆగస్టు 2024

ఐదుగురు వాహనాల దొంగలు అరెస్టు

- రూ.9 లక్షల విలువైన 14 మోటార్ సైకిళ్లు స్వాధీనం

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం పట్టణ పోలీసులు వారి సిబ్బంది ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోటారు వాహనాలను దొంగిలించి సొమ్ము చేసుకుంటున్న ఐదుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ అధికారి డిఎస్ఆర్విఎస్ ఎన్ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లిగూడెం, తణుకు, పెంటపాడు, అత్తిలి, గణపవరం, నిడమర్రు ప్రాంతాలలో వరుసగా మోటారు వాహనాల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిపై దృష్టి సారించినట్లు, సీఐ సుబ్రహ్మణ్యం మరియు ఎస్సై సుధాకర్ రెడ్డిలు బృందం గాలింపుల నేపథ్యంలో ఐదుగురు ముద్దాయిలని అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు.వారి నుండి9లక్షల రూపాయలు విలువైన 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు.ఈ ముద్దాయిలందరూ 25 సంవత్సరాలలోపు యువకులే కావడం విశేషం.ఒక ముద్దాయి ఒక మోటార్ వాహనాన్ని ఇంకా రికవరీ చేయవలసి ఉందని ముద్దాయిన పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని మూర్తి అభినందించారు.

మాదక ద్రవ్యాలకు ప్రభావితులు కావద్దు

- ఫిర్యాదుల నమోదు,డి-అడిషన్ కేంద్రాల సేవల నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 14446

ఏలూరు,మేజర్న్యూస్: సమాజ శ్రేయస్సు కొరకు మాదక ద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.'నాషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో బాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలపై మంగళవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లాఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసేమాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో మాదకద్రవ్యాలు సరఫరా చేసే వారిపై ఇంతవరకు 149 కేసులు నమోదు చేసి,540 మందిని అరెస్ట్ చేశామన్నారు.మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగాలపై ఫిర్యాదుల నమోదు,డి-అడిషన్ కేంద్రాల సేవలనిమిత్తంటోల్ ఫ్రీ నెంబర్ 14446 ఏర్పాటుచేయటమైనదని,ఈ నెంబర్ఫోన్చేసి తమసమస్యలు,ఫిర్యాదులు తెలియజేయ వచ్చన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలు సరఫరా, వినియోగించే వారి సమాచారాన్ని తెలియజేసేవారికి రివార్డులు కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,జిల్లారెవిన్యూఅధికారి డి.పుష్పమణి,ఆర్డీఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి రాకడ మణి,ట్రాన్స్ కోఎస్ఇ పి.సాల్మన్ రాజు,ఎస్డీసీలు ఎం.ముక్కంటి, కె.బాబ్జి,ఐసిడిఎస్ పీడీపద్మావతి,ఎపిఎంఐపి పిడి రవికుమార్, ఏలూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.మాలతీ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఘంటా సుధాకర్, జిల్లా విద్యాశాఖాధికారిఅబ్రహం,వివిధ శాఖలఅధాకారులు,తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా కృషి

- అధికారులతో జిల్లా కలెక్టర్ నాగరాణి సమీక్ష

భీమవరం,మేజర్న్యూస్:యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా కృషి చేయాలని అనిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం స్థానికకలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నందు మాదకద్రవ్యాలనియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశఅభివృద్ధిని ప్రగతిని ముందుకు తీసుకెళ్లవలసింది విద్యార్థిని,విద్యార్థులన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు వాడకం వలన జీవితం నాశనమవు తుందని, సమాజంలో గుర్తింపు కోల్పోతారన్నారు. వసతి గృహాల్లో చదివే విద్యార్థుల విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. రైళ్లు ద్వారా వచ్చే ప్రయాణికు లగేజీలను, ప్లాట్ఫారంమీద తిరిగే పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మీ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలతో పట్టుపడితే తీవ్రమైన కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్పీడీఎస్యాక్టులు పేరు నమోదైతే సొసైటీలో ఉనికి కోల్పోతారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,లేకపోతేమంచిభవిష్యత్తును కోల్పోతారని హితవు పలికారు.ఈ సమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ ఎటివి రవికుమార్, అడిషనల్ ఎస్పి వి.భీమా రావు,జిల్లా రవాణాఅధికారి టి.ఉమామహేశ్వరరావు, అడిషనల్ డిఎం అండ్హెచ్ఓ భానునాయక్, ఐసిడిఎస్పి.డి బి.సుజాత రాణి,రవాణాశాఖఆర్టీవోలు,పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు మృతి

- సత్యనారాయణపురం వద్ద ఆగి ఉన్న లారీని అతివేగంతో ఢీ కొట్టిన కారు

దెందులూరు,మేజర్న్యూస్: ఏలూరు జిల్లా దెందులూరు నేషనల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు.సంఘటనా స్థానంలోనే కారులో ఇద్దరు మృతి చెందగా,మరొకరుఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. దెందులూరు సత్యనారాయణపురంవద్ద ఆగిఉన్నలారీని అతివేగంగా కారు ఢీకొట్టడంతో ఈ ఘోరం జరిగింది. ఈ ఘటనలో దొమ్మేటి నాగార్జున(50),యాగంటిసుబ్రహ్మణ్యం(35),దొమ్మేటి మనోజ్(21)అనే ముగ్గురు దుర్మరణం పాలయ్యారు.విజయవాడ నుండి దేవరపల్లికి అతివేగంగా వెళుతున్న కారు సత్యనారాయణపురం వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని,లారీ కింది భాగం వరకు వెళ్ళింది. సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

- జాతీయ రహదారిపై వాహనాలు నిలిపివేయడం ఏమిటి? -

జాతీయ రహదారిపై వాహనాలు నిలిపివేయడం ఏమిటి? ఎన్ని ప్రాణాలు పోతున్నాయి? కాగా జాతీయ రహదారిపై వాహనాలు నిలపరాదని నిబంధనలుఉన్నాయి. కానీ ఆ నిబంధనలను పాటించే లారీ,కార్లు, భారీ వాహనాల డ్రైవర్లు పాటించడం లేదు.వాటిని స్థానిక పోలీసులు పట్టించుకోవడం లేదు. వంటి దుర్ఘటన జరిగితే సమీపంలో ఉన్న పోలీసులదే బాధ్యతఅని పోలీసు అధికారులు ప్రకటించారు. కానీఅవి అమలు కావడం లేదు.ఈ విధంగా ఎందరి ప్రాణాలు పోతున్నా,పార్కింగ్కు అవకాశం లేని చోట,హోటళ్ల దగ్గర,జాతీయ రహదారి పైన వాహనాలు నిలిపి ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు,నేషనల్ హైవే పోలీసులు వాహనాలు రోడ్లపై నిలపకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అత్తింటి ఆగడాలకు యువతి మృతి

మండవల్లి,మేజర్న్యూస్: అత్త ఇంటి ఆగడాలకు మరో యువతి బలైంది.ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన కోరసిక శ్రీనివాసరావు కుమార్తె సత్యవతికి మానుకొండ గ్రామానికి చెందిన కుందేటి బాపయ్య కుమారుడు మణికంఠతో ఈ ఏడాది మార్చి 22వ తేదీన ప్రేమ వివాహం జరిగింది. వివాహ అనంతరం నుండి సత్యవతిని భర్త అత్తమామలు 5.లక్షల రూపాయలు కట్నంగా తీసుకురామని డిమాండ్ చేసినారు. సత్యవతి మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేసినారు. అధిక కట్నం కోసం వేధింపులకు గురి చేస్తూ మెంటల్ టెన్షన్ భరించలేక గ్రామ పెద్దల సమక్షంలో మాటలాడుకున్నానంతరం వారిద్దరూ మ్యూచువల్ డైవర్స్ తీసుకోవడానికి ఒప్పుకుని సంతకాలు చేశారు.కానీ సత్యవతి భర్త మణికంఠ సత్యవతికి ఫోన్ చేసి తనకు సంబంధించిన వీడియోలు ఫోటోలు నీ దగ్గర ఉన్నాయని, నాకు విడాకులు ఇచ్చి మళ్లీ ఎలా పెళ్లి చేసుకుంటావో చూస్తానని బెదిరించాడు. అంతేకాకుండా వారి తల్లిదండ్రులను కూడా ఇబ్బందులు పెడతానని బెదిరించడంతో మనస్థాపం చెందిచనిపోవాలనినిర్ణయించుకుని 9వతేదీ సాయంత్రం సమయంలో ఎలుకల ముందును బెల్లంలో కలుపుకుని తినటంతో స్థానికులు గుడివాడ సురక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు పై మండవల్లి పోలీస్ స్టేషన్ ప్రైమ్ నెంబర్ 165 /2024 యు/ఎస్ 85,80,351(2) ఆర్,డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్ అండ్ సెక్షన్ 3అండ్ 4 డిపి ఏసిటిగా మండవల్లి ఎస్సై కేసు నమోదు చేయగా ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తిరంగా కాన్వాస్పై సంతకం చేసి

జాతీయ జెండాతో సెల్ఫీ తీసుకున్న జిల్లా కలెక్టర్

- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ,జెసి

ఏలూరు,మేజర్న్యూస్:ఆజాధిక అమృత్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మంగళవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసినతిరంగాకాన్వాస్పై సంతకంచేసి జాతీయ జెండాతో సెల్ఫీఫోటో తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వాడ వాడలా జెండా పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆగస్టు, 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి సెల్ఫీ తీసుకొని వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి, డిఎస్డివో బి.శ్రీనివాస్,డిఇఓ అబ్రహం,సెట్వెల్ సిఇఓ మధుభూషణరావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.ముక్కంటి,పలువురు పోలీసు, ఎక్సైజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిర్వాసితుల భూములతో వ్యాపారం చేస్తే జైలుకే

- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: నిర్వాసిత భూములను కౌలు రూపంలో తీసుకొని వ్యాపారం చేసే వారిపై రౌడీషీట్ తెరిచి జైలుకు పంపిస్తామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరించారు. మంగళ వారం గడ్డమణుగు రవికుమార్ నివాసం వద్ద శాసనసభ్యులు చిర్రి బాలరాజుతో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ భూముల వ్యవహారంపై జరుగుతున్న అవినీతిపై తమ వద్ద ఆధారాలున్నాయని ఎవరెవరు ఎంతెంత భూమిని గిరిజనుల నుండి తక్కువ రేటు కౌలుకు తీసుకుని ఎక్కువ రేటుకు కౌలుకు ఇస్తున్నారో వారందరిని గుర్తించి వారిపై రౌడీషీట్ తెరిచి జైలుకు పంపేందుకు అన్ని చర్యలు సిద్ధం చేస్తున్నామని హెచ్చరించారు. తన నియోజకవర్గంలో నిర్వాసితులకు ఎటువంటి హాని జరిగిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, అడప నాగరాజు, చిర్రి శ్రీను, కోలా మధు తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకు పండగొస్తోంది : ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: పల్లెల్లో పండగ వాతావరణం వచ్చే విధంగా గ్రామాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట, మాధవరం గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పల్లెలు ఏం పాపం చేసుకున్నాయి, అందం చందంగా అభివృద్ధి లేకుండా అరాచక పాలన సాగించారని కనీసం గ్రామపంచాయతీలో చెత్త తీసేందుకు కూడా నిధులు లేని దుస్థితికి దిగజార్చారన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల సారధ్యంలో రాబోయే రోజుల్లో విప్లవాత్మక అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. నియోజకవర్గంలో రూ5 కోట్ల 60 లక్షల నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లనిర్మాణం చేపడుతున్నా మన్నారు. ముందుగా అప్పారావుపేట, మాధవరం గ్రామాల్లో నిర్మించే సిసి రోడ్ల పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు కిట్స్ పంపిణీ

మండవల్లి,మేజర్న్యూస్: మండవల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ను పంపిణి చేసిన శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని కళాశాలకు యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే విద్యార్థులు చదువు క్రమశిక్షణతో మెలిగి ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనయ్యి జీవితం నాశనం చేసుకోవద్దు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జిల్లాలో గ్రీన్ జోన్ ఫ్యాక్టరీ నిర్మాణం

- ఎంపి పుట్టా మహేష్ వెల్లడి
- పాల్గొన్న మంత్రి పార్థసారథి,ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

ముదినేపల్లి, మేజర్ న్యూస్: త్వరలో జిల్లాలో గ్రీన్ జోన్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని ఏలూరుయంపి పుట్టా మహేష్ కుమార్ తెలిపారు .కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గం ముదినేపల్లిలో మంగళవారం ఎన్డిఏ కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, యంఎల్ఎ కామినేని శ్రీనివాస్ తో కలసి పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించటానికి ఒక పిఎ ఉంటాడన్నారు. ఏలూరు యంపి కార్యాలయంలో నిత్యం 1000 మంది వరకు వివిధ సమస్యల గురించి ప్రజలు వస్తున్నారని ,వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. మరో 10 రోజుల్లో పలు ఇరిగేషన్ ప్రాజెక్టులకు టెండర్లు పిలుస్తున్నామని చెప్పారు. రైతుల సమస్యలతో పాటు యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించటంతో పాటు రోడ్లు నిర్మిస్తామన్నారు. కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న త్రాగునీటి సమస్యను సంబంధిత మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. మాజీ యంఎల్సీ కమ్మిలి విఠల్,వేలాదిగా ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్,ఎస్పి,జెసి

ఏలూరు,మేజర్న్యూస్:జిల్లా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,ఏలూరు జిల్లా మిషన్ శక్తి సంకల్ప్ హెచ్.ఇ.డబ్ల్యూ 100 రోజుల అవగాహన కార్యక్రమాలలో 9వవారంలో చేసే కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా కార్యాలయంలోమొక్కనునాటిప్రారంభించారు. ఈవారంఅంతా జిల్లాలోని అన్ని ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్లు, అంగన్వాడి కేంద్రముల వద్ద సిబ్బంది మొక్కలు నాటినట్లు ఐసిడిఎస్ పిడి పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారి డా. సిహెచ్ సూర్యచక్రవేణి, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 24 మందికి ఉద్యోగాలు

ఏలూరు,మేజర్ న్యూస్:జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, నేషనల్ కెరీర్ సర్వీసు (ఎన్.సి.యస్.), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్ వెల్, ఏలూరు వారి సంయుక్త ఆధ్వర్యములో మంగళవారంఉదయం 10.30 గం.నుండి సెట్వెల్ కార్యాలయం, కలక్టరేట్ కాంపౌండ్,ఏలూరు నందు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా నందు అమెజాన్ (కె.యల్ గ్రూప్). కంపెని నుండి ప్రతినిధులు హాజరయ్యారు.65మంది నిరుద్యోగ యువతి ,యువకులు హాజరయ్యారని జిల్లాఉపాధి కల్పనాధికారి మధుభూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు 65 మంది నిరుద్యోగ యువతి,యువకుల ఇంటర్వ్యూలకు హాజరుకాగా 24 మందిని షార్ట్ లిస్ట్ చేయబడ్డారు.

ఈ జాబ్ మేళ కార్యక్రమములో నేషనల్ కెరీర్ సర్వీసు జిల్లా కోఆర్డినేటర్ జి. ప్రవీణ్ కృష్ణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి గంటా సుధాకర్,సెట్ వెల్ మేనేజర్ పి.వి.యన్.సత్యనారాయణ, పర్యవేక్షకులు కె.జె.కెన్నెడి, పసుపులేటి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపిడిఓ పద్మావతి బాధ్యతల స్వీకారం

భీమడోలు,మేజర్ న్యూస్: భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా సి. హెచ్.పద్మావతి దేవి సోమవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు వీరి స్థానంలో పనిచేసే టి.స్వర్ణలత ఎన్నికల నిబంధన మేరకు గతంలో తాను పని చేసిన కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. ఇదే నేపథ్యంలో గతంలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా పనిచేసిన పద్మావతి దేవి ఎన్నికల నిబంధన మేరకు కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో తిరిగి భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన పద్మావతి దేవిని పలువురు అధికారులు అభినందించారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాంసం విక్రయాలు చేయకూడదు

నరసాపురం,మేజర్న్యూస్:పట్టణ పరిధిలోఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని మాంసం చేపల విక్రయాలు చేపట్టకూడదని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు

. మంగళ వారం ఆయన ఒక ప్రకటన విడుదల చేయటంతో పాటు మాంసం,చేపలు విక్రయిదారులకు సమాచారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు .నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, వ్యాపారులంతా సహకరించాలని కమిషనర్ కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిపోతున్న విద్యార్థులు

– ఉపాధ్యాయుల సర్దుబాటు సందర్భంగా వెలుగు చూసిన విషయం

భీమడోలు,మేజర్న్యూస్:భీమడోలు మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో చేరే విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోతోంది.ఇటీవల విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ సందర్భంగా ఈ విషయం వెలికి చూసింది.మండలపరిధిలోని 44 పాఠశాలల్లో 4,250 మంది విద్యార్థులు నమోదయ్యారు. వీరి కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో 23 మంది ఉపాధ్యాయులు సర్దుబాటు ప్రక్రియ క్రిందకు వస్తారని అధికారులు ఖరారు చేశారు. వీరిలో 16 మంది మాత్రమే విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి మేరకు అవసరమని, మిగిలిన 7 గురుని ఏలూరు డివిజన్ స్థాయిలో సర్దుబాటు కోసం పంపవలసి ఉంటుందని అధికారులు అంటున్నారు. అక్కడ సైతం ఖాళీలు లేకుంటే వీరు జిల్లా స్థాయిలో సర్దుబాటు కోసం ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఇక మండలంలో ఒక విద్యార్థి మాత్రమే గల పాఠశాలలు రెండు ఉన్నాయి. వీరిలో ఒక పాఠశాల విద్యార్థి మానసిక వైకల్యం గల విద్యార్థి, సదరు విద్యార్థి పాఠశాలకు వచ్చే రోజులు అతి తక్కువగా ఉంటాయి. సదరు విద్యార్థి కోసం ఒక ఉపాధ్యాయుల ఇక్కడ పని చేస్తున్నారు. ఇదే క్రమంలో పదిమందికి తక్కువగా గల విద్యార్థులు గల పాఠశాలలు 8 వరకు ఉన్నాయి. ప్రభుత్వం పదిమంది విద్యార్థులకు తక్కువగా గల పాఠశాల విద్యార్థులను సమీపంలో గల ఇతర పాఠశాలలో విలీనం చేసే కార్యక్రమం చేపడితే పాఠశాలలు మూతపడడంతో పాటు సర్దు బాటు చేయవలసిన ఉపాధ్యాయుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇక సదాశివపురంలోని పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య సున్నాగా నమోదు కావడంతో, అక్కడ పనిచేస్తున్న ఎయుడెడ్ పాఠశాల

ఉపాధ్యాయుని సేవలను వేరేవిధంగా విద్యాశాఖ వినియోగించు కుంటుంది. ఈ మేరకు మండలంలో ఎవరైనా ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆయన స్థానంలో పనిచేయటానికి సర్దుబాటుఉపాధ్యాయునిగా ఆయనసేవలను వినియోగించుకుంటు న్నారు. ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విద్యార్థులు గల పాఠశాలలో వడ్డిగూడెం, సాయం పాలెం, పొలసానిపల్లిలో ఉన్నాయి. వీరిని కూడా పదిమంది విద్యార్థులు గల పాఠశాలలతొ కలిపి లెక్క కడితే మండలంలో మూతపడే పాఠశాలలు మరింత పెరిగే అవకాశం, సర్దుబాటు ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. వీటి కారణంగా లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాలల భవనాలు నిరుపయో గంగా మారే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. ఈ మేరకు మండలంలోని అన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో పనిచేయా లంటే పాఠశాలలో నమోదయ్యే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగవలసి ఉంది.ఈమేరకు ఉపాధ్యాయులు, ప్రముఖులు,అధికారులు, విద్యా కమిటీలు తమ వంతు సహకారాన్ని అందజేయవలసిన అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నరసాపురంలో హర్ ఘర్క తిరంగా ర్యాలీ

నరసాపురం,మేజర్న్యూస్ : పట్టణంలో మంగళవారం హర్‌గర్‌క తిరంగా ర్యాలీబిజెపి ఆధ్వర్యంలోనిర్వహిం చారు. పలుకు కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు మునుకోట వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాస్, దిలీప్,ఓబీసీ మోర్చా నాయకులు వనమాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాసరి బాబి,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎం రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు పిరమేష్,అగ్నిహోత్రం రవికిరణ్ సత్య భరత్,గన్న బత్తుల శ్రీనివాస్,పరిమిరామ్‌కుమార్,కొప్పర్తి వెంకట్, కంచర్లనాగేశ్వరరావు,బాలవెంకటేశ్వర్లు,ఎం రామాంజనేయు లు, వరద రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన సర్పంచుల శిక్షణా కార్యక్రమం

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు రెండవ రోజు సర్పంచులు, కార్యదర్సుల శిక్షణ లోభాగంగా పారిశు ధ్యం, ఘనవ్యర్థాల నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా లంకలకోడేరు ఎస్.డబ్ల్యు.పి,సి షెడ్ ను సందర్శించి తడి చెత్త పొడి చెత్తలను వేరు చేయులు, నాడేప్ ఫిట్ నిర్మహణ,వర్మి కంపోస్ట్ తోట్టెల నిర్వాహణ తదితర అంశములపై క్లాప్ మిత్రలకుకు అవగాహన కల్పించినారు. ఇదే విధముగా వారి వారి పంచాయతీ లలో ఎస్ ,డబ్ల్యు, పి, సి ,షెడ్లను నిర్వహించాలని, పంచాయితీ కార్యదర్శులకు తెలియచేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా టి.ఓ.టి.లుగాబి.ఆనందబాబు,ఏ.కె.వి.నాగయ్య,జయ హర్ష,విస్తరణ అధికారి వైబావతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్లు మరమ్మత్తు పనులు పరిశీలించిన కమిషనర్

నర్సాపురం,మేజర్న్యూస్ : పట్టణంలోని కళాశాలలు, హై స్కూల్ ప్రాంతాల్లో,ప్రధాన రోడ్ల లో గుంతలు పూడ్చే పనులను మున్సిపల్ అధికారులు చేపట్టా రు. ఈపనులను కమిషనర్ డాక్టర్‌కేవెంకటేశ్వరరావు మంగళ వారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పారదర్శకంగా, నాణ్యతగా జరపాలని అన్నారు. వర్షాలు వస్తే ప్రజలు ఇబ్బందులు పడకుండా మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నట్లు, వర్షాకాలం కావడంతో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఇటీవల ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ భూమి పూజ చేసినట్లు, అనంతరం పనులను ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 3 రోజుల వేడుకలు

పెనుమంట్ర,మేజర్న్యూస్ : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భట్లమగుటూరు గ్రామంలో సర్పంచ్ బయ్యే సుగు ణమ్మ ఆధ్వర్యంలో మూడు రోజుల వేడుకలను ఘనంగా నిర్వహించాలని స్కూల్ విద్యార్థులకు యువతకు ఆటలు పోటీలు కార్యక్రమం ను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో హర్ ఘర్ తిరంగ అభియాన్

పెంటపాడు,మేజర్ న్యూస్: ముదునూరు గ్రామములో పెంటపాడు బిజెపి మండల అధ్యక్ష్యులు దత్తు ప్రసాద్ పెంటపాడు బిజెపి మండల ఇంచార్జి నరిశే సోమేశ్వరావు అద్వర్యములో ముఖ్య అతిథిగా హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ పెదప్రోలు వీర రాఘవులు, జనసేన నాయకులు బుద్దన బాబులు,టీడీపీ నాయకులు అందరూ ప్రభుత్వ పాఠశాల పిల్లలతో భారీ ర్యాలీగా 200 మీటర్స్ జాతీయ జెండతో జాతీయ జెండాలతో గ్రామములో తిరంగా యాత్ర చేశారు.

ఈ సందర్భముగా నరిశే సోమేశ్వరావు మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ అదేశాలతో ఈ కార్యక్రమము చేపట్టామని ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జాతీయజెండా కట్టి సెల్ఫీ దిగి సోషల్ మీడియా పెట్టాలనిఅలా పెట్టడం ద్వారా ప్రపంచానికి భారతీయులు అందరూ ఐక్యముగా వున్నారనే సందేశం వెళుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఆరాధ్యుల అంజి, పసుపులేటి అమ్మిరాజు,దత్తు వెంకటేష్, జనసేన,టిడిపి,నాయకులు పాలుగొన్నారు.

సమాజ మనుగడకు చట్టాలపై అవగాహన

– మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వివిఎన్ వి లక్ష్మి

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : సామాజ మనుగడకు చట్టాలపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వివిఎన్వి లక్ష్మి అన్నారు. మండలంలోని పెయ్యేరు గ్రామంలో ఎస్టి కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలు అలిసివేతకు గురై న్యాయపరమైన సూచనలు,సలహాలుఅందించివారిని ఆదుకోవడం జరుగుతుందన్నా రు.ఆర్థికంగా,సామాజికంగా వెనుకబాటుతో ఉన్నవారు ,మహిళలు, యువత , విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిహెచ్సి వైద్యురాలు ఎన్ శ్వేత గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిస్థితులు ఎంత మెరుగుపరుచుకోవాలో వివరించారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ డి.శివకుమార్,లాయర్ ఎంఎస్ఎస్‌రాజు, ఎంఎల్‌హెచ్‌పిడి ఉషారాణి, వీఆర్వో కేశవ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

వినియోగదారులకు సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా విశిష్ట సేవలు

ఏలూరు,మేజర్ న్యూస్: తమ బ్యాంకు నుంచి ఆక్వా, అగ్రికల్చర్, పోల్ట్రీ, రైస్ మిల్ లకు అత్యధికంగా రుణాలు అందిస్తున్నామని సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఏ.డి. శ్రీనివాస్ తెలిపారు. వినియో గదారుల కోసం ఏలూరు సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంక్‌మేనేజర్‌మహీధర్‌ఆధ్వర్యంలోబ్యాంకింగ్ వినియోగం పై, క్రెడిట్ క్యాంపు కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఏ.డి. శ్రీనివాస్, ఫీల్డ్ జనరల్ మేనేజర్ ధర సింగ్ నాయక్, రీజినల్ మేనేజర్ పి.సతీష్ బాబుపాల్గొన్నారు.ఈసందర్భంగా ఏ.డి.శ్రీనివాస్ మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 21 డిసెంబర్ 1911న స్థాపించిన నాటినుండి దినదినాభి వృదిగా చెందుతూ వినియోగదారుల కోసం బ్యాంక్ నుంచి ఆక్వా,అగ్రికల్చర్,పోల్ట్రీ,రైస్ మిల్‌లకు, చిరువ్యాపారులకు జిఎస్‌టి ఆధారంగా రుణాలు అందించడంలో ముందున్నామన్నారు. అనంతరం ఫీల్డ్ జనరల్ మేనేజర్ ధర సింగ్ నాయక్ మాట్లాడుతూ విజయవాడ రీజియన్‌లో4,500కోట్ల టర్నోవర్ ప్రస్తుతం జరుగుతుం దన్నారు. దానిని మరింత పెంచేందుకు బ్యాంక్ వినియోగ దారులకు రుణాల అవగాహనా కార్యక్రమాన్ని చేపడు తున్నామన్నారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ మహీధర్ బ్యాంకులో పొదుపులు, రుణ సౌకర్యం, బ్యాంకు ద్వారా నిర్వహిస్తున్న బీమా, పెన్షన్, ఇతర సౌకర్యాలు. ఏటీఎం కార్డు, మొబైల్ బ్యాంకింగ్, గూగుల్ పే, ఫోన్ పే వంటి వినియోగంలో జాగ్రత్తలను బ్యాంక్ ఖాతాదారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు రకాల వ్యాపారవేత్తలకు ఋణాలు మంజూరు చేసిన అనుమతి పత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలోబ్యాంక్‌ఉద్యోగులు, ఖాతాదారు లు నూకల లక్ష్మణరావు,నారా హనుమాన్,ఘంటా మోహనరావు, డి.వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– బార్ అధ్యక్షులు బాలాజీ

యలమంచిలి,మేజర్న్యూస్:అందరూచట్టాలపైఅవగాహన కలిగివుం దాలి అని నర్సాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ అన్నారు.మంగళవారం స్థానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. నర్సాపురం మండల న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు వితంతు పెన్షన్ కు అర్హులై ఉండి ఏ కారణం చేతనైనను పెన్షన్ పొందని వారు న్యాయ సేవా సంస్థను ఆశ్రయించి తగిన సూచనలు పొందవచ్చునని అన్నారు. మానసిక వికలాంగులు, అంగ వైకల్యం ఉన్న వారు కూడా అవసరమైన ఉచిత న్యాయ సహాయం పొందడానికి అర్హులు అని తెలిపారు. మరో న్యాయవాది ఫణికర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, పిల్లల భావి భారత జీవితాలను విద్యార్థి దశలో పతనం కాకుండా తల్లి దండ్రులు వారి పిల్లలు ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారో, చదువుతున్న స్కూల్ లో ఎలా ఉంటున్నారోగమనిస్తూ ఇండాలని,సెప్టెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డ్వాక్రా మహిళలు వారికి అందుబాటులో ఉన్న వారికి ఈ విషయాలు తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ సభ్యులు న్యాయవాది వై.డి ఫణికర్,న్యాయవాదులుఎన్.శ్రీనివాసరావు,వేంకటేశ్వరా రావు, యలమంచిలి మండలి సమాఖ్య అధికారిణి రెవెన్యూ సిబ్బంది,మండల వెల్ఫేర్ అధికారులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో మండలాన్ని అగ్రభాగాన నిలపాలి : ఎంపీడిఓ

పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు గ్రామ సర్పంచులు ,పంచాయతీ సెక్రటరీ (ట్రైనింగ్) 2వ రోజు శిక్షణ తరగతులలో భాగంగా వడలి గ్రామ పంచాయతీ ఎస్డబ్ల్యూపిసి షెడ్ వద్ద పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ పై క్షేత్ర స్థాయి పర్యటన చేసి పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వేస్ట్ కలెక్షన్ ప్రాసెస్,వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెస్, వర్మీ కంపోస్టు మార్కెటింగ్ విధానాలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి క్లాప్ మిత్రాలతో అవగాహన కల్పించారు. పెనుగొండ మండలం అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు పాటుపడాలని,సమిష్టి కృషితో మండలాన్ని అగ్రభాగాన నిలపాలని ఎంపిడిఓ కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండలంలోని 14గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ,గ్రామ కార్యదర్శులు గ్రేడ్-1 నుండి గ్రేడ్ -5,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసు దొర ,విస్తరణ అధికారి పిఆర్ వెంకటరెడ్డి,ఎంఓటిలు విజయకుమార్,రామరాజు, మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శర్మ,టైపిస్టు ఫణి కుమార్, కంప్యూటర్ ఆఫరేటర్ బాలకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు నగరంలో భారీ ర్యాలీ

– ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా

ఏలూరు,మేజర్ న్యూస్: జాతీయ సమైక్యత, సమగ్రతలను చాటిచెప్పే జాతీయ జెండాను ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లపై ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.స్థానిక ఇండోర్ స్టేడియంలో మంగళవారం క్రీడలు,పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ప్రజలచే 'హర్ ఘర్ తిరంగా' ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ చేయించారు. అనంతరం ఇండోర్ స్టేడియం నుండి ఫైర్ స్టేషన్ వరకు నిర్వహించినర్యాలీని కలెక్టర్‌జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగామనంఈరోజుస్వేచ్ఛా వాయువులను పీలిస్తున్నామన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ఆ అమరవీరుల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకితం కావాలన్నారు. ఈ ర్యాలీలో 125 అడుగుల పొడవు గల జాతీయ జెండా పట్టుకుని విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. నగరంలోని కస్తూరిబాబాలికోన్నతపాఠశాలల,సెయింట్ థెరిస్సా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు,యువతీ యువకులు నగర ప్రధాన కూడళ్లలో సుమారు 800 మంది ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూఅధికారిడి.పుష్పమణి,ఆర్డీఓఎన్.ఎస్. కె.ఖాజావలి, ఎస్డీసీలు ఎం.ముక్కంటి, కె.బాబ్జి,సెట్‌వెల్‌ఇంచార్జి సీఈఓ మధుభూషణ రావు,జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ ఎస్. పట్టాభిరామయ్య, ఐసిడిఎస్ పీడీ పద్మావతి,ఏలూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా. మాలతీ,జిల్లా విద్యా శాఖాధికారి అబ్రహం, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహనరావు, బిసి.కార్పొరేషన్ ఈడినాగరాణి,డిఎస్డీఓ శ్రీనివాస రావు, ప్రభృతులు పాల్గొన్నారు.

ఎంపిడివోగా శంకరరావు బాధ్యతలు స్వీకారణ

ఆగిరిపల్లి,మేజర్న్యూస్: అగిరిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.శంకర రావు మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవలనే ఎన్నికల విధుల్లో భాగంగా గుంటూరు జిల్లాకు బదిలీ పై వెళ్లి,ఆ విధి నిర్వహణ అనంతరం తిరిగి ఆగిరిపల్లి ఎంపీడీఓగా తిరిగి బాధ్యతలు తీసుకున్నారు.

ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలి

– మాలల సమావేశం తీర్మానం

నరసాపురం,మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని మాలల సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. మంగళవారంస్థానిక అంబేద్కర్ భవన్లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సీలలో ఉన్న ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని, వర్గీకరణ చేయవలసి వస్తేముందుగా అగ్రకులంలో ఈ వర్గీకరణ చేపట్టాలని వారన్నారు. అన్నదమ్ముల ఉండే ఎస్సీలలో విభేదాలు సృష్టించి, జాతిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతుందని, దీనిని మాదిగ సోదరులు అర్థం చేసుకోవాలన్నారు. విభజించి పాలించే విధానానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దీనిని అందరూ గ్రహించాలని వారు కోరారు.నియోజకవర్గస్థాయి కమిటీ ం అనంతరం నియోజకవర్గ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సోడదాసి శ్రీధర్, కార్యదర్శిగా కాకిలేటి ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులుగా కొల్లా బత్తుల రవికుమార్, వర్ధనపు సుధాకర్,పైడి రత్నరాజు, మరి కొంతమంది సభ్యులతో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజే టిజాన్ కెనడి, దొండపాటి స్వాములు,పడవల సత్యనారాయణ, బొల్లవరపు విజయభాస్కర్,అడిదెల శరత్,చప్పల సూర్యప్రకాశ రావు, రేవు ప్రభుదాసు, తదితరులు మాట్లాడారు.

బదిలీపై వెళ్ళిన ఎంపీడీవో శ్రీనివాసరావుకు సన్మానం

యలమంచిలి,మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఎలక్షన్ బదిలిలలో బాగంగా నందిగామ నుంచి యల మంచిలి మండలంలో పనిచేసిన పి.శ్రీనివాస రావు తిరిగి నందిగామ బదిలీపై వెళ్ళిన సందర్భంగా సన్మానం చేసిన మండల ప్రజా పరిషత్ సిబ్బంది,పంచాయితి సెక్రటరీలు మండల వీఆర్ఏఈ పాల్గొన్నారు,

ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎలమంచిలి మండలంలో సహోద్యోగులు అందరూ ఎంతో మంచిగా సహకారం అందించి, ఇంతటి అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పాము కాటుకు గురై పేరంపేట మహిళా మృతి

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామానికి చెందిన ఎడ్లపల్లి వెంకాయమ్మ.(38)అనే మహిళ పాముకాటుకు గురై మరణించింది. పేరంపేట గ్రామంలో ఉదయం కూలి పనుల నిమిత్తం వెళ్లి పొలం పనులు చేస్తుండగా మహిళ మంగళవారం ఉదయం పాముకాటుకు గురై ఆమె మృతి చెందింది.

ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరితగతిన సత్వర న్యాయం

ఏలూరు,మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో త్వరితగతిన సత్వర న్యాయం అందించడంలో సమస్యపై కూలంకుషంగా చర్చించి పరిష్కరించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం సాయంత్రం ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో చార్జిషీట్‌ను త్వరితగతిన ముగించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత జనవరి నుండి జూలై 31వ వరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 67 కేసులు నమోదయ్యాయని, వీటిలో హత్యకు సంబంధించి 1, రేప్‌కు సంబంధించి 9, ఇతర కేసులు 57 నమోదయ్యాయన్నారు. వీటిలో 62 కేసులకు సంబంధించి బాధితులకు ఎఫ్.ఐ.ఆర్. స్థాయిలో 46 లక్షల 25 వేల రూపాయలు, చార్జిషీట్ స్థాయిలో 15 మంది బాధితులకు 11 లక్షల 50 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో సివిల్ రైట్స్‌డేని నిర్వహించాలని,మండల కమిటీ సభ్యులను సివిల్ రైట్స్ డే భాగస్వాములను చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చి కేసులకు సంబంధించి త్వరితగతిన ఛార్జ్ షీట్ దాఖలు చేస్తున్నామని,కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి.పుష్పమణి,ఆర్డీఓలు ఎన్ఎస్ కె ఖాజావలి, కె.అద్దయ్య, వై.భవానీశంకరి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయ ప్రకాష్,ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వరప్రసాద్, డిఎస్పీ లు, కమిటీ సభ్యులు జి. మోహనరావు, బాణావతు రాజు,మట్టా రాజు,తోకల రాజేష్ బాబు,జి.రవికుమార్, ప్రభృతులు, పాల్గొన్నారు.

కాకినాడ హైగ్గీ రెస్టారెంట్‌కు అవార్డు

కాకినాడ,మేజర్‌న్యూస్ : మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించి, వారికి మద్దతునిచ్చే స్విగ్గీ 'షీ ద చేంజ్' కార్యక్రమంలో భాగంగా 'హైగ్గీ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్'కి ప్రతిభా పురస్కారం దక్కింది. ఈ మేరకు మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆర్థిక కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా కాకినాడ హైగ్గీ రెస్టారెంట్ అధినేత కాకిలేటి పల్లవికి ప్రతిభా పురస్కార ధృవపత్రం అందజేశారు. అసాధారణమైన నాయకత్వం, నాణ్యత పట్ల నిబద్ధత ఆమెకు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును తెచ్చిపెట్టిందని స్విగ్గీలో నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ భకూ చెప్పారు. మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారికి ఈ రంగంలోకి రావడానికి ఇది తోడ్పడుతుందన్నారు.అక్టోబర్ 2019లో స్థాపించబడిన హైగ్గీ బిర్యానీ చైనీస్ వంటకాల నుండి ప్రామాణికమైన దక్షిణ భారత ఇష్టమైనవాటి వరకు విభిన్నమైన మెను ద్వారాఅంకితమైన కస్టమర్ బేస్‌ను సంపాదించుకుందన్నారు. భారతదేశం యొక్క అగ్రగామి ఆన్ డిమాండ్ సౌకర్యవంతమైన ప్లాట్‌ఫారమ్ అయిన స్విగ్గీతో భాగస్వామ్యం ఉపయుక్తమవుతుందని పల్లవి సందర్భంగా తెలిపారు.లాక్‌డౌన్‌తర్వాత, కస్టమర్ ప్రాధాన్యతలు మార్కెట్ సంభావ్యత గురించి మరింత తెలుసుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు.

ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలి

భీమవరం,మేజర్ న్యూస్: సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారు . మంగళవారం వెలగపూడి సచివాలయం 5వ బ్లాక్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకుజాబితాసిద్ధమయ్యిందోలేదో పరిశీలించాలన్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు.

నేడు మంత్రి పార్థసారథి ఏలూరు రాక

ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి సాయంత్రం 5.00 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ కు చేరుకుంటారు.అనంతరం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కంపోనెంట్ పనుల గురించి కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులతో సమావేశమవుతారు.తిరిగి రాత్రి 7.00 గంటలకు ఏలూరు నుంచి బయలుదేరి విజయవాడ వెళతారు.

ఎస్సై, ఎమ్మార్వోలను కలిసిన తెలుగు యువత అధ్యక్షులు ప్రసాద్

పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండకు నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.గంగాధర్‌ను మరియు మండల రెవెన్యూ ఆఫీసర్ జి.అనితకుమారిని తెలుగుదేశం పార్టీ పెనుగొండ మండల తెలుగుయువత అధ్యక్షులు మండా ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చలుమూరి శేఖర్, ఉద్దగిరి దత్తు, రామోజు కిషోర్, పప్పోప్పుల బుజ్జి, కట్టా గణేష్ ,అద్దేపల్లి రాజా, తుమ్మలపల్లి రవి, బైరిశెట్టి నవీన్, యానాపు సత్తిబాబు, భీమడోలు దుర్గారావు, నూలి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్యానల్ లాయర్లతో ఛాంబర్ సమావేశం

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న పోలీసు అధికార్లు, రెవెన్యూ అధికార్లు, పంచాయితీ రాజ్ అధికార్లు, గవర్నమెంట్ ప్లీడర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ లాయర్లతో జిల్లా కోర్టు కార్యాలయంలోని ఛాంబర్ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అధిక మొత్తంలో రాజీ యోగ్యమైన అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, భూవివాదాలు, ఆస్తి వివాదాలు, రెవెన్యూ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఎక్కువ కేసులు పరిష్కరించుకొనేందుకు ఈ జాతీయ లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న రెవెన్యూ కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికారసంస్థకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్‌బాబు,కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు బి.కృష్ణారావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న పోలీసు అధికార్లు, రెవెన్యూ అధికార్లు, పంచాయితీ రాజ్ అధికార్లు, గవర్నమెంట్ ప్లీడర్,అసిస్టెంట్ గవర్నమెంట్‌ప్లీడర్,పబ్లిక్ ప్రాసి క్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ లాయర్ల పాల్గొన్నారు.

హెల్మెట్లు వినియోగంతో భద్రత

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : వాహన చోధకులు వాహనాల నడిపే సమయంలో హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయటం వలన ప్రాణ భద్రత ఉంటుందని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. ఎస్ఐ ఎస్. శ్రీనివాసు సిబ్బందితో కలిసి మంగళవారం ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వలన జరిగే ప్రయోజనాలను మరియు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

నేడు సి.ఆర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

– హెచ్.సి.ఎల్ టెక్ బీలో అసోసియేట్ జాబ్ రోల్స్ ఇంటర్‌తోనే అవకాశం

ఏలూరు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడాప్ ఇంటర్మీడియట్ బోర్డు, హెచ్.సి.ఎల్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్.సి.ఎల్ టెక్‌బీకెరీర్ ప్రోగ్రాంద్వారాఉద్యోగావకాశాలు కల్పించుట లో భాగంగా ఈనెల 14వ తేదీన క్యాంపస్ డ్రైవర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14వ తేదీ బుధవారం.9:00 గంటలకు సర్ సి.ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, వట్లూరు, ఏలూరు జిల్లా నందు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గంటా సుధాకర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ తల్లి లేదా తండ్రి తో హాజరు కావాలని ఆయన తెలియజేశారు.హెచ్.సి.ఎల్ టెక్ బీ ప్రోగ్రామ్ అనేది 12వ తరగతి నాన్ మ్యాథ్స్ లో పూర్తి చేసిన అభ్యర్థులకు హెచ్.సి.ఎల్ తో తమ కెరీర్‌ను ప్రారంభించే ఎర్లీ కెరియర్ ప్రోగ్రామ్. భారతదేశపు అతిపెద్ద ఐ.టి కంపెనీలో ఒకటైన హెచ్.సి.ఎల్ తో అనుబంధం పొందడానికి ఇది ఉత్తమ అవకాశం అని వివరించారు. 2023,2024కి సంబంధించిన ఇంటర్మీడియట్‌లో 75శాతం కంటేఎక్కువఉన్న అభ్యర్థులు ఈ ప్రోగ్రాంకి అర్హులు.నమోదు చేసుకున్న అభ్యర్థులకు, ఎంపిక ప్రక్రియ మొదలవుతుంది. ఎంపిక ప్రక్రియలో కాట్ ఎగ్జామ్ సేమ్ డే (కెరీర్ ఆప్టిట్యూడ్ టెస్ట్)పరీక్ష లో ఎంపిక అయిన అభ్యర్థులకు హెచ్ ఆర్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూలో కూడ ఎంపిక అయిన అభ్యర్థులు హెచ్.సి.ఎల్ నుండి టెక్ బీ ప్రోగ్రాంలో చేరుటకు ఆఫర్ లెటర్ ని పొందుతారు. ఆఫర్ లెటర్ అనంతరం 51వేల రుసుము శిక్షణ నిమిత్తం చెల్లించవలిసి ఉంటుంది. ఈ టెక్ బీ ట్రైనింగ్ ప్రోగ్రాం కాలపరిమితి ఒక సంవత్సరం వుంటుంది. మొదటి 3 నెలలు క్లాస్ రూమ్ ట్రైనింగ్ మదురై లో వుంటుంది. చివరి 9 నెలలు అభ్యర్థి ఇంట్రెన్షిప్ కొరకు చెన్నై హెచ్.సి.ఎల్ క్యాంపస్‌కి వెళ్ళవలసి వుంటుంది. ఇంట్రెన్షిప్ సమయంలో అభ్యర్థికి నెలకు రూ. 10 వేల చెప్పున స్టైఫండ్ పెండ్‌అందించబడుతుంది. ట్రైనింగ్ ని విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థికి ఉద్యోగిగా మారిన అనంతరం సంవత్సరంకు రూ. 1 లక్ష 70 వేలు పొందవచ్చు అన్నారు.అభ్యర్థులు ఇంటర్మీడయట్ అర్హతతో మిగిలిపోకుండా, హెచ్.సి.ఎల్‌వారుఅభ్యర్థులఉన్నత విద్యలో సహకారం అందిస్తారు. హెచ్.సి.ఎల్ వారు విశ్వవిద్యాలయాలైలో శాస్త్ర, అమిత్య్, కె ఎల్ యూనివర్సిటీస్‌తోఅనుబంధంకలిగివుంది.ఈ విశ్వవిద్యాలయాల ద్వారా అభ్యర్థులు ఉన్నత విద్యను పొందవచ్చు. వీటి కొరకు ఆర్థికంగా కూడా సహకారాన్ని అందిస్తుంది హెచ్.సి.ఎల్. ఈ అద్భుతమైన అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తూ మరెన్ని వివరాలు కోసం 96663 22032, 9652503799 వీరినిసంప్రదిం చగలరు. Registration Link:- https://tinyurl.com/ Apssdc-EluruHcltechbee

రైతుల కోసం మలేషియాకు వెళ్ళనున్న ఎంపీ పుట్టా మహేష్

ఏలూరు,మేజర్‌న్యూస్ : వర్జీనియా పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారమే తన తదుపరి ప్రాధాన్యత అన్నారు. ఆయిల్ ఫామ్ రైతు సంఘాల నాయకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ని ఏలూరు క్యాంపు కార్యాలయంలో కలసి పామాయిల్ రైతుల సమస్యలు విన్నవించి, పరిష్కరించాలన్నారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు మాట్లాడుతూ కోకోతో సహా ఉద్యానవన పంటల మీద కూడా దృష్టి పెట్టాలని, జిల్లాలో చాక్లెట్ ఫ్యాక్టరీ పెట్టాలని కోరారు. రాష్ట్ర ఆయిల్ ఫామ్ అధ్యక్షులు బొబ్బా రాఘవరావు, జాతీయ ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి క్రాంతికుమార్ రెడ్డి మాట్లాడుతూ 2022లో పామాయిల్ దిగుమతుల పై 49 శాతం ఉన్న సుంకాన్ని 0 చేశారని ఆ కారణంగా దేశంలో ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో సంబంధిత కేంద్ర ప్రభుత్వ సెక్రటరీని కలిశానని ఆయన మలేషియా వెళ్ళి అక్కడి పామాయిల్ పంట పండించే పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారని, అందుకోసం వచ్చేనెలలో మలేషియా వెళ్తానన్నారు. అలాగే వివిధ పంటలు పండించే రైతుల కోసం జిల్లాలో ఇంక్యుబేషన్ సెంటర్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నేలకొల్పుతామన్నారు. ఎంపీని కలసిన వారిలో పామాయిల్ రైతులు కొసరాజు రాధాకృష్ణ, కొల్లి శ్రీను, ధన కోటేశ్వరరావు, సిహెచ్ హనుమంతరావు, శ్రీనివాస రెడ్డి, సత్యనారాయణ, వందలాదిగా రైతులు పాల్గొన్నారు.

వితంతు పింఛను పథకంపై అవగాహన

ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందువితంతుపింఛనుపథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ వితంతువు పింఛనుకు అర్హులై ఈపథకాన్ని పొందడంలో సమస్యలు ఉన్న జిల్లాన్యాయసేవాధికారి సంస్థను సంప్రదించాలనివారికిఅవసరమైన సహాయాన్ని అందిస్తుందని సూచించారు, మహిళల రక్షణ కోసం అవసరమైన చట్టాలను ఏర్పాటు చేశారని, సమస్య ఎదురైనప్పుడు వాటిని సరైన మార్గంలో ఉపయోగించి రక్షణ పొందాలని, అలాగే నేషనల్ వుమెన్ కమిషన్ వారు కూడా మహిళల రక్షణ కోసం విశేష కృషి చేస్తున్నారని తెలియజేశారు. సెప్టెంబర్ 14వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఎవరికైనా సివిల్ మరియు రాజయోగ్యమైన క్రిమినల్ కేసులు ఉన్న సంబంధిత కోర్టులనుగానిన్యాయ సేవాధికార సంస్థలను గాని సంప్రదించి పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పింఛను ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమూర్తి పానల్ లాయర్ కూనా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఖండవల్లి హైస్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన పెరవలి పిఎస్సి సిబ్బంది

పెరవలి,మేజర్‌న్యూస్ : ఖండవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆగస్టు 13వ తేదీమంగళవారంఅన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ,పెరవలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర క్షేత్ర వైద్యసిబ్బంది స్కూలుపిల్లల వైద్య పరీక్షలలో భాగముగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేయడమే కాకుండా, స్కూలు పిల్లల ఎత్తు బరువు మరియు హెచ్ బీ టెస్టులు నిర్వహించారు. ఈ పరీక్షలలో 325మంది విద్యార్థులకు హెచ్.బీ టెస్ట్‌లో నిర్వహించగా 12 మంది విద్యార్థులకు ఎనిమిక్ ఉన్నట్టుగా వైద్య సిబ్బంది గుర్తించడమైనది. ఈవిద్యార్థిని లఅంద రికీఐరన్‌మాత్రలు మింగవల సిందిగా తెలియజెప్పి, వారందరికీ ఐరన్ మాత్రలు అందజేయడం జరిగినది. అంతేకాకుండా ఆ విద్యార్థిని తల్లిదం డ్రులకు ఫోన్ కాల్ చేసి, హెచ్.బి తక్కువగా ఉన్న కారణంగా మీ అమ్మాయికి మేము ఇచ్చిన ఐరన్ మాత్రలు శ్రద్ధ పెట్టిరోజు మింగించడానికి మీరు కూడా సహకారం చేయవలసింది గా కోరడమైనది మరియు పౌష్టికాహారం గురించి వాటి విలువల గురించి తెలియ చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ ఉంగట రాజేష్‌బాబు, ఖండవల్లి సచివాలయ ఏఎన్ఎంలు బి.రాణీ రత్నకల, పిసురేంద్ర మరియు ఎమ్ఎల్‌హెచ్‌పిలు విమాధురి, జి రమ్యకృష్ణ మరియు హెల్త్ అసిస్టెంట్ పి.సూర్యనారాయణ మరియు ఖండవల్లి ఆశ వర్కర్లు హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

తడి,పొడి చెత్త నుండి సంపద సృష్టించాలి

నరసాపురం రూరల్,మేజర్ న్యూస్: తడి,పొడి చెత్తల నుండి ఘన వ్యర్థాలను వేరుచేసి సంపద సృష్టించడం ద్వారా పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావచ్చు అని పంచాయతీల అధికారులు తెలిపారు.సర్పంచులు,కార్యదర్శులకుస్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇస్తున్నారు.దీనిలో భాగంగారెండవ రోజుమంగళవారం మండలంలోని సీతారాంపురంలో నిర్వహిస్తున్న సంపద సృష్టి కేంద్రాన్ని సర్పంచులు, కార్యదర్శులు, సంబంధిత సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన సభలో విస్తరణ అధికారి ఆంజనేయ శర్మ,మోట్లు నవీన్ కుమార్, కృష్ణ, సాయిరాం, తదితరులు మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు తక్కువ ధరలు అందిస్తున్నారని తెలిపారు. అన్నిపంచాయతీలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు బాధ్యత వహించి సంపదను సృష్టించాలన్నారు. సర్పంచుల విధులు, పంచాయతీల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీల ద్వారా సేకరించే చెత్తను వృధా చేయకుండా వినియోగించుకోవాలన్నారు.15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని, దోమలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.

20 నుండి ఇంటింటా ఓటర్ల సర్వే

ఏలూరు,మేజర్ న్యూస్: సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో మంగళవారం ఆయన అమరావతి నుంచి వీడియో సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల ప్రధాన కార్యదర్శి చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. తదుపరి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో పరిశీలించాలన్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్ప మణి ,తదితరులు పాల్గొన్నారు.